క్లుప్తంగా

పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

గంగాధర: జిల్లా కేంద్రంలో 6న నిర్వహించనున్న రెడ్ల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి రెడ్డి బాంధవులు తరలి రావాలని రెడ్డి సంఘం నాయకులు పిలుపునిచ్చారు. మండలంలోని ఆచంపల్లిలో హలో రెడ్డి చలో కరీంనగర్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. 2018 ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో రెడ్డి ఐక్య వేదిక ఆధ్వర్యంలో సమ్మేళనం నిర్వహించనున్నామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు భాస్కర్‌రెడ్డి, భగవాన్‌రెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి, బాపురెడ్డి, కనుకారెడ్డి, రాంరెడ్డి, వంచ సుధర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రూ. 2లక్షల ఆర్థికసాయం



తరగతి గదులను ప్రారంభిస్తున్న జీవీఆర్

మానకొండూర్‌రూరల్: మండలంలోని వేగురుపల్లి ప్రభుత్వ పాఠశాలకు ఎన్ఆర్ఐ ముద్దసాని ప్రవీణ్‌రెడ్డి రూ.2లక్షల ఆర్థికసాయం అందించారు. తాను చదువుకున్న పాఠశాల తరగతి గదులు శిథిలావస్థలోకి చేరడంతో మరమ్మతులు చేయించారు. శనివారం సుడాచైర్మన్ జీవీఆర్, సర్పంచ్ సంగీత తరగతి గదులను ప్రారంభించారు. జీవీఆర్ ప్రవీణ్‌రెడ్డిని అభినందించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శేఖర్, ఎంపీపీ సులోచన, గ్రామస్తులు పాల్గొన్నారు.

రైలు ప్రమాద మృతులకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి

జమ్మికుంట: ఒడిశాలో రైలు ప్రమాద మృతులకు రూ.కోటి చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని జనతాదళ్ (సెక్యులర్) పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి డిమాండ్ చేశారు. శనివారం జమ్మికుంటలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రమాద కారణాలపై పూర్తిస్థాయి ప్రత్యేక కమిటీ నియమించి విచారణ చేపట్టాలన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి సంఘటన చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రమాదంలో ప్రయాణికుల అకాల మృతికి సంతాపాన్ని వ్యక్తం చేశారు.



శంకరపట్నం: కాచాపూర్‌లో మాట్లాడుతున్న వినోద్‌కుమార్



ఇల్లందకుంట: మాట్లాడుతున్న జెడ్పీచైర్‌పర్సన్ విజయ



జమ్మికుంట: మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి



హుజూరాబాద్: మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక

రైతును రాజు చేయడమే ధ్యేయం

గంగాధర: రైతును రాజు చేయడమమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమని, రైతుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తుందని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. మండలంలో నిర్వహించిన రైతు దినోత్సవంలో పాల్గొని ప్రసంగించారు. సర్పంచులు, ఎంపీటీసీలు, వ్యవసాయశాఖ అధికారులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

శంకరపట్నం: రైతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం సంక్షేమ పథకాలు కొనసాగిస్తుందని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినిపల్లి వినోద్‌కుమార్ అన్నారు. మండలంలోని కాచాపూర్‌లో రైతువేదికను ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌తో కలిసి ప్రారంభించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కరెంట్ కోతలు, ఎరువుల కొరత ఉండేదని, రాష్ట్రం ఏర్పడిన తర్వాత రైతులకు బీమా కల్పిస్తున్నామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులు సంతోషంగా ఉన్నారని ఎమ్మెల్యే అన్నారు. ఎంపీపీ సరోజన,జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి,వైస్‌ఎంపీపీ సరోజన, సర్పంచ్ కోండ్ర రాజయ్య పాల్గొన్నారు.

జమ్మికుంట: సీఎం కేసీఆర్ వ్యవసాయ రంగానికి పెద్దపీట వేశారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. జమ్మికుంట మున్సిపల్, మండలంలోని రైతు వేదికల్లో రైతు దినోత్సవంకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పీఏసీఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు, జెడ్పీటీసీ డాక్టర్ శ్రీరామ్‌శ్యాం, ఎంపీపీ మమత, ఆర్‌బీఎస్ జిల్లా సభ్యుడు లింగారవావు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ తిరుపతిరెడ్డి, కౌన్సిలర్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, స్పెషల్ ఆఫీసర్ ప్లవన్, ఏఈవో లక్ష్మణ్, పాల్గొన్నారు.

చొప్పదండి: మండలంలోని రుక్మాపూర్ రైతు వేదిక వద్ద ఎడ్లబండ్ల అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. క్లస్టర్ పరిధిలోని రైతులు మార్కెట్ కమిటీ చైర్మన్‌చుక్కారెడ్డి ఆధ్వర్యంలో ఎడ్లబండ్లను ముస్తాబు చేసి ర్యాలీగా రైతు వేదిక వద్దకు తరలివచ్చారు.

హుజూరాబాద్: రైతును రాజు చేయడమే ప్రభుత్వ ధ్యేయమని, తొమ్మిదేళ్లలో రైతుల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను సర్కారు అమలు చేసిందని మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక అన్నారు. మున్సిపల్ పరిధిలోని కేసీ క్యాంపు రైతు వేదికలో మాట్లాడారు. తెలంగాణ అభివృద్ధిలో పరుగులు పెడుతుందని, దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టని అభివృద్ధి పథకాలు సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టారని పేర్కొన్నారు.

హుజూరాబాద్‌రూరల్: రైతుల సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ ఇరుమల్ల రాణి సురేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని సిర్సపల్లి రైతు వేదికలో మాట్లాడారు.సింగాపూర్ రైతు వేదికలో 2022–23 సంవత్సరంలో మంచి పంటలు తీసిన రైతులను సన్మానించారు. డివిజనల్ పట్టు పరిశ్రమ శాఖాధికారి మహ్మద్ రషీద్ మల్బరి సాగు లాభాల గురించి వివరించారు. పీఏసీఎస్ చైర్మన్లు కొండాల్‌రెడ్డి, కౌరు సుగుణాకర్‌రెడ్డి, సర్పంచులు,ఎంపీటీసీ సభ్యులు,వార్డు సభ్యులు ఉన్నారు.

వీణవంక: రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ ముసిపట్ల రేణుక, పీఏసీఎస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రాయిశెట్టి లత అన్నారు. మండలంలోని ఆయా రైతు వేదికల్లో రైతు దినోత్సవం నిర్వహించారు. తహసీల్దార్ రాజయ్య, ఏవో గణేశ్, ఏఈవోలు రాకేశ్, శ్రీకాంత్, అచ్యుత్, సంగీత, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డి, సర్పంచులు కుమార్, రఘుపాల్‌రెడ్డి, లక్ష్మి, ఉపసర్పంచ్ భానుచందర్, సాదవరెడ్డి, రవీందర్‌రావు, గంగాడి తిరుపతిరెడ్డి ఉన్నారు.

ఇల్లందకుంట: మండలంలోని రైతువేదికల్లో రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా జెడ్పీచైర్‌పర్సన్ కనుమల్ల విజయ హాజరై మాట్లాడారు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత ప్రభుత్వం వ్యవసాయంలో సాధించిన విజయాలను గుర్తు చేశారు. అనంతరం జెడ్పీచైర్‌పర్సన్ విజయ, ఎంపీపీ పావని రైతులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఏవో రజిత, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

చిగురుమామిడి: మండలంలోని ఆయా రైతు వేదికల్లో రైతు దినోత్సవం నిర్వహించారు. చిగురుమామిడిలో ఎంపీపీ కొత్త వినీత, ఇందుర్తిలో జెడ్పీటీసీ గీకురు రవీందర్ సంబరాల్లో పాల్గొన్నారు. ఎంపీడీఓ నర్సయ్య, ఏఓ రంజిత్‌కుమార్, చిగురుమామిడి సింగిల్‌విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, ఏపీఎం సంపత్, మండల రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ తిరుపతి పాల్గొన్నారు.

మానకొండూర్: మండలంలో మహిళలు, రైతులు, అధికారులు, ప్రజాప్రతినిధులు కోలాటాలు, ఎడ్లబండ్ల ర్యాలీ నిరహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సుడా చైర్మన్ జీవీ రామకృష్ణారావు మాట్లాడారు. రైతు సంక్షేమమే ధ్యేయమని, ప్రభుత్వం రైతుల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. జెడ్పీటీసీ శేఖర్, సర్పంచ్‌లు వేణు, సతీష్‌రెడ్డి, వసంత, అర్చన, పాల్గొన్నారు.

గన్నేరువరం: మండలంలో ఎడ్లబండ్లు, ట్రాక్టర్లతో ఆయా క్లస్టర్లల్లో ర్యాలీ నిర్వహించి, రైతులతో సమావేశం నిర్వహించారు. జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, ఏవో కిరణ్మయి, వైస్ ఎంపీపీ స్వప్న, సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాపూర్: రైతు లేనిదే రాజ్యం లేదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావుల రమేశ్ అన్నారు. మండలంలోని రైతు వేదికలో వ్యవసాయం, పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులు వ్యవసాయం, అనుబంధ రంగాలలో సాధించిన అభివృద్ధి, ప్రగతిని వివరించారు. రైతుల పక్షపాతిగా ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వ్యవసాయరంగాన్ని అభివృద్ధి పరిచిందని తెలిపారు. విత్తనాలు, ఎరువులు, పలు సబ్సిడీ పథకాలు అందజేయాలని, గిట్టుబాటు ధర, అన్ని రకాల పంటలకు మార్కెటింగ్ సదుపాయం కల్పించాలని రైతులు కోరారు. నుస్తులాపూర్‌లో రైతులను రమేష్ సత్కరించారు. ఎంపీపీ వనితాదేవేందర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ రవీందర్‌రెడ్డి, స్వామిరెడ్డి, హార్టికల్చర్ పీడీ శ్రీనివాస్, ఆత్మ పీడీ ప్రియదర్శిని, పీడీ అంజని, కేడీసీసీబీ మేనేజర్ గౌతమి, వెటర్నరీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్, వెటర్నరీ డాక్టర్ సురేందర్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



గంగాధర: సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవిశంకర్



హుజూరాబాద్‌రూరల్: మాట్లాడుతున్న ఎంపీపీ రాణి



చిగురుమామిడిలో మాట్లాడుతున్న ఎంపీపీ వినీత



మానకొండూర్: ఎడ్లబండి ర్యాలీలో జీవీఆర్



గన్నేరువరంలో వైస్ ఎంపీపీ, సర్పంచ్



తిమ్మాపూర్: రైతులను సన్మానిస్తున్న రావుల రమేశ్

ఈసారి పూలు, పండ్ల మొక్కలే..!

- తొమ్మిదో విడుత హరితహారంలో 1.48 లక్షల మొక్కలు నాటడమే లక్ష్యం
- మొక్కల సంరక్షణకే ప్రాధాన్యం

- ప్రణాళికలు రూపొందించడంలో అధికారులు నిమగ్నం
- నర్సరీల్లో 38 రకాలు పెంపకం
- వారం, పది రోజుల్లో గుంతలు తవ్వకం ప్రారంభం

గన్నేరువరం: ఈ ఏడాది తొమ్మిదో విడుత హరితహారానికి నెలరోజుల సమయం మాత్రమే ఉండటంతో మొక్కలు నాటేందుకు అధికారులు ప్రణాళికలు రూపొందించడంలో నిమగ్నమయ్యారు. గత ఎనిమిది విడుతల్లో నాటిన మొక్కలకు భిన్నంగా ఇతర ప్రదేశాలను ఎంపిక చేయనున్నారు. అయితే ఈసారి భారీ లక్ష్యాన్ని నిర్దేశించకుండా నాటిన మొక్కలంటినీ సంరక్షించడంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హరితహారం కార్యక్రమం ఏర్పాట్లపై దృష్టి సారించారు. గత హరితహారంలో నాటిన మొక్కలు కొన్నిచోట్ల ఏపుగా పెరిగితే మరికొన్ని గ్రామాల్లో ఆనవాళ్లు లేకుండా పోయాయి. ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న ప్రాంతాల్లో మొక్కలు పెరుగుతున్నాయి. అక్కడక్కడా మొక్కలు పెట్టకుండా నిర్లక్ష్యంగా వదిలేసిన సందర్భాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో మొక్కల సంరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులు నిర్ణయించారు. గతంలో ఆదేశించినట్లుగా భారీగా మొక్కలు నాటాలన్నా లక్ష్యం నిర్ణయించకుండా లక్ష్యాన్ని సగానికి తగ్గించారు. నాటిన మొక్కలను బతికించాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నారు. నర్సరీల్లోని మొక్కల్లో 70 శాతానికిపైగా పూలు, పండ్ల మొక్కలే ఉన్నాయి. లక్ష్యానికి అనుగుణంగా ఇబ్బందులు రాకుండా ఈ మొక్కల పెంపకానికి అధిక ప్రాధాన్యతను ఇచ్చినట్లు తెలుస్తోంది.



హన్మాజిపల్లె వననర్సరీలోని మొక్కలు

గ్రామ పంచాయతీలకు నర్సరీల బాధ్యత

మండలంలోని 16 గ్రామ పంచాయతీలు ఉండగా గ్రామానికో వన నర్సరీని ఏర్పాటు చేశారు. ప్రతి నర్సరీలో 9,250 వేల మొక్కల పెంపకం చేపట్టారు. నర్సరీల బాధ్యతను గ్రామ పంచాయతీలకు అప్పగించారు. ఎప్పటికప్పుడు గ్రామ కార్యదర్శులు నర్సరీలను పర్యవేక్షిస్తూ మొ క్కలు సంరక్షిస్తున్నారు. నర్సరీలో పండ్లు, పూ ల మొక్కల పెంపకానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారు. ఈసారి నాటిన మొక్కల సంరక్షణను అధికార యంత్రాగం, ప్రజాప్రతినిధులు, ప్రజలు చొరవ తీసుకుంటే ఆశించిన లక్ష్యం నెరవేరుతుంది.

గత ఎనిమిది విడుతల్లో

- మొదటి విడుత హరితహారం అంతంతా మాత్రంగానే కొనసాగింది.
- రెండో విడుత 2016–17 1.84 మొక్కలు
- మూడో విడుత 2017–18 నాలుగు లక్షలు లక్ష్యం 1,05,703 మొక్కలు నాటారు.
- నాల్గో విడుత 2018–19 రెండులక్షలు లక్ష్యం 1,11,210 మొక్కలు నాటారు.
- ఐదో విడుత 2019–20 6.50 లక్షలు లక్ష్యం కాగా ఇందులో సగం మొక్కలు కూడా నాటిన దాఖలాలు లేవు.
- 2020 నుంచి గ్రామానికో వననర్సరీని ఏర్పాటు చేసి 1,60,000 వరకు మొక్కల పెంపకాన్ని తగ్గించారు.
- ఈ ఏడాది మాత్రం 16 గ్రామ పంచాయతీల్లో 1,48,000 మొక్కల పెంపకం చేపడుతూ లక్ష్యానికి అనుగుణంగా ముందుకు సాగుతున్నారు. మొక్కలు నాటేందుకు గుంతలు ఎక్కడెక్కడ తీయాలనే ప్రణాళికలు సిద్ధం చేయడానికి ప్రజాప్రతినిధులు, జాతీయ గ్రామీణ ఉపాధిహామీ సిబ్బందితో త్వరలో సమావేశం నిర్వహించనున్నామని అధికారులు తెలిపారు.

1,46,325 మొక్కలు పెంపకం

నర్సరీల్లో 38 రకాల మొక్కలు జామ, నిమ్మ, దానిమ్మ, మునగ, పొప్పాయి, బాదం, ఈత, జీడిమామిడి, వెలగ, మారేడు, ఊసిరి , నేరేడు జామున్, చింత, సీతపాల్, మందార, గులాబీ రోజ్, అడవి తాంగేడు, కరివేపాకు, తెకమా, నిద్రగన్నేర్, మహోగనీ, పారిజాత , బాహీనియా, పెల్టోఫోరమ్, నారేప, గుల్మహార్, కానుగా, పొంగ, నేమలినర, సిస్సో, చిన్న బాదం, బర్గు, బాంబూ ప్లాంట్ వెదురు, స్పాథోడియా, మలబార్ వేప, తుర్క వేప, సీమ చింత, జాస్మిన్ మల్లీ, గన్నేర్ వంటివి మొత్తం 1,46,325 మొక్కల పెంపకం జరుగుతోంది. కాగా మరిన్ని ఇతర రకాల మొక్కలతో కలిపి లక్ష్యం చేరుకుంటామని అధికారులు తెలిపారు.

ఇంటింటికీ మొక్కలు



తొమ్మిదో విడుత హరితహారానికి కసరత్తు చేస్తున్నాం. దీనికి అనుగుణంగా గుంతలను తీసే కార్యక్రమం జూన్ మొదటి వారంలో చేపడుతాం. 1,48,000 మొక్కలు టార్గెట్ కాగా నర్సరీల్లో 1,46,325 సిద్ధంగా ఉన్నాయి. ఎస్సారెస్పీ లాండ్స్, కెనాల్, ప్రభుత్వ కార్యాలయాలు ఆవరణతో పాటు, ఇంటింటికి మొక్కలు పంపిణీ చేస్తాం. ఈ ఏడాది నర్సరీల్లో పూలు, పండ్ల మొక్కలు అధికంగా ఉన్నాయి.

– స్వాతి, ఎంపీడీవో, గన్నేరువరం

ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి



మాట్లాడుతున్న హెచ్‌ఎం రాజయ్య



బడిబాట ర్యాలీలో ఐసీడీఎస్ సిబ్బంది

మానకొండూర్‌రూరల్: మండలంలోని వేగురుపల్లిలో శనివారం ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎం రాజయ్య ఆధ్వర్యంలో బడిబాట ప్రారంభించారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను వివరించారు. అంగన్‌వాడీ టీచర్లు మంజుల, ఏఎన్‌ఎం మరియ పాల్గొన్నారు.

హుజూరాబాద్: అంగన్‌వాడీలను బలోపేతం చేయాలని సీడీపీవో భాగ్యలక్ష్మి అన్నారు. హుజూరాబాద్ ఐసీడీఎస్ పరిధి, సెక్టార్‌లో అంగన్‌వాడీ సిబ్బందితో కలిసి బడిబాట కార్యక్రమం నిర్వహించారు. మూడేళ్ల నిండిన చిన్నారలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలఅన్నారు. వివిధ గ్రామాల్లో బడిబాట నిర్వహించి తల్లులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ తిరుమల, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

చిగురుమామిడి: బడీడు పిల్లలందరిని పాఠశాలల్లో చేర్పించాలని ఎంపీపీ కొత్త వినీత అన్నారు. శనివారం చిగురుమామిడిలో జెడ్పీటీసీ గీకురు రవీందర్‌తో కలిసి బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. మనఊరు మనబడి కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తోందన్నారు. ఎంఈవో కె. శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్, జెడ్పీ, పీఎస్ హెచ్‌ఎంలు శోభారాణి, సరళాదేవి, సీఆర్పీ ఆంజనేయులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

బడిబాటకు స్పందన

జమ్మికుంట: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బడిబాట కార్యక్రమానికి అపూర్వ స్పందన లభిస్తోందని హెచ్‌ఎం దామెర సుధాకర్ అన్నారు. మున్సిపల్ పరిధిలోని అంబేడ్కర్ కాలనీలోని బాలికల ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో బడిబాటలో భాగంగా ఇంటింటికి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విద్యార్థులకు న్యాణ్యమైన, గుణాత్మక విద్య, ఉచిత పుస్తకాలు, నోటుబుక్స్, రెండు జతల దుస్తులు, మధ్యాహ్న భోజనం ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. పదో తరగతి విద్యార్థులకు డిజిటల్ తరగతులను నిర్వహిస్తున్నామని వివరించారు. ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఐలయ్య, సారంగపాణి, సారయ్య, అవినాశ్, సతీష్, భాగ్యలక్ష్మి, వనజ, రామాకుమారి, రేణుక పాల్గొన్నారు.



చిగురుమామిడి: బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ వినీత, జెడ్పీటీసీ రవీందర్

ఆధ్యాత్మికం

ఆలయ నిర్మాణానికి విరాళం

జమ్మికుంట: మండలంలోని మాచనపల్లి గ్రామంలో నిర్మిస్తున్న పోచమ్మతల్లి ఆలయానికి దాతలు శనివారం విరాళం అందజేశారు. గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రాజమల్లు కూతురు డాక్టర్ కనవేన లావణ్య రూ. 30,016 అందించారు. ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ... గుడి నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు బొజ్జం తిరుపతిరెడ్డి, పర్లపల్లి రమేశ్, పొల్సాని రాజేశ్వర్‌రావు, పర్లపల్లి నాగరాజు, కొత్తగట్టు భాస్కర్, పర్లపల్లి అశోక్, ఒరుగంటి రవీందర్‌రావు, బొలవేనా ఎర్రయ్య, గుర్రపు సంపత్‌రెడ్డి, భిక్షపతి, సాంబమూర్తి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



విరాళం అందజేస్తున్న దాతలు

సైదాపూర్: మండలంలోని రామచంద్రపూర్‌లో మూడు రోజులుగా భూలక్ష్మిమహాలక్ష్మి బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలు కొనసాగుతున్నాయి. శనివారం గ్రామస్తులు, బీజేపీ రాష్ట్ర నాయకుడు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి ప్రత్యేక పూజలు చేశారు.



పూజలు చేస్తున్న నాయకులు, ప్రజలు

శంకరపట్నం: మండలంలోని ఇప్పలపల్లిలో శనివారం బీరన్న జాతర సందర్భంగా ఒగ్గు కళాకారులు డోలు వాయిస్తూ బావిలో దాచిన లింగాలను తీశారు. గ్రామంలో ఒగ్గు కళాకారుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి.



డోలు వాయిస్తున్న ఒగ్గు కళాకారులు